# నాబాలు

# బెలియాలి పుత్రుడు

## (25:2-39)

దాని ఫలితాన్ని కలిగించడంలోను, దాని స్వభావాన్ని ప్రకటించడంలోనూ మంచి కంటె చెడ్డ ఎక్కువ శక్తివంతమైయుంది. ఒక కోపాలోని మంచినీటిని ఒక్క కలుషితమైన బిందువు సంపూర్ణంగా పాడు చేయవచ్చు; కాని కలుషితమైన ఒక కోపా నీటిని ఒక మంచి నీటి బిందువు అభినందించగల ఏ విధంగాను బాగుపరచలేదు. మిగిలిన దేహమంతా ఆరోగ్యంగా ఉన్నా, ఒక్క పంటినుండి లేక ఒక్క కాలి వ్రేలునందు కలిగే తీవ్రమైన నొప్పి, పూర్తి మనిషికి పరితాపాన్నిస్తుంది; కాని మిగిలిన దేహమంతా బాధపడుతున్నట్లయితే, ఆరోగ్యకరమైన ఒక పన్నో కాలివ్రేలో ఏ విధమైన ఊరడింపును కలిగించదు.

చెడ్డ అనే ఒక చిన్న శాతం శాంతిని, సమైక్యతను, సంతోషాన్ని నాశనం చేస్తుంది. 25:2-39లో, దీనిని నాబాలు ఉదహరించాడు. లేఖనాల్లో "బెలియాలి పుత్రుడుగా" అతడెన్నడెన్నటికిని జ్ఞాపకం ఉంటాడు. అతడు పనికిమాలినవాడనియు, సాతానుతో సహవాసం కలిగినవాడనియు ఈ పేరు అక్షరార్థంగా తెలుపుతోంది.

తనకు కలిగిన పెద్ద గొర్రె మేకల మందలను బట్టి నాబాలు ధనవంతుడైన సంగతి తెలుస్తుంది (25:2). అతనికున్న "గొప్పతనమంతా" కేవలం లోకం పొగిడేదే. అతడు కాలేబీయుడు. "కుక్కవంటి స్వభావం గలవాడని" దీనిని తర్జుమా చేయవచ్చు. యెహోషువ కాలంలో దైవభక్తిగల నాయకునికి యిది వర్తించదు.

గొర్రెలు బొచ్చు కత్తిరించు సమయం వచ్చింది. అది పండుగ, సంతోషము, ఆతిథ్యం చేసే కాలం (2 సమూ. 13:23, 24తో పోల్చి చూడు). "లాభాలు" లెక్క చూచు కోబడతాయి. చేసిన సేవలు చెల్లింపబడతాయి. లోభియైన నాబాలైతే ఆ కాలమందు ఆచారంగా ఉండే ఆనందంగాని, ఆతిథ్యంగాని కలిగియున్నవాడు కాడు. దావీదు నాబాలుకు ఎంతో గొప్ప పరిచర్య చేసియుండగా (25:14-16), దావీదు చేసిన సేవలకు జీతమివ్వడంలో నాబాలు తిరస్కారపు పలుకులు పలికాడు. ఈలాటి నీచమైన నాబాలు స్వభావం అతని నిర్ణీత కాలానికి ముందే చనిపోవడానికి కారణమైంది.

తన చుట్టునున్నవారి సంతోషాన్ని కూడా నాబాలు పాడుచేసేవాడు. మోటైన, క్రూరమైన అతని స్వభావంతో బాధింపబడిన అబీగయీలులో భార్యకుండవలసిన ప్రేమ గౌరవాలు చచ్చిపోయాయి (25:25). నాబాలు అనాగరికుడై, దేవుని ప్రధాన శత్రువుకు చెందిన వాడైనట్టు అతని సేవకులు చూచారు.

## నాబాలు విత్తనాలను వెదజల్లడం

నాబాలు స్వయం సంతుష్టి గలవాడు (25:11). అంటే, అతనికి ఎవడూ అవసరం లేనట్టు తలంచేవాడు. ఎవనితోను, కడకు సర్వశక్తుడగు దేవునితో కూడా సమాధానం అక్కరలేనివాడైనట్టు అతడు నమ్మేవాడు (25:6, 10). ఈ స్వభావం అతని కఠినునిగాను, క్రూరునిగాను చేసింది (25:3). లోకంలో నిర్దేవులందరి జీవితాలకు అతడు దుఃఖకరమైన ఉదాహరణ. అతని అహంభావాన్ని బట్టి నాబాలు తల బిరుసు మనిషియై ఉండి, మేలైన సలహా యిచ్చేవారిమీద కూడా తన కోపాన్ని చూపుతూ ఉంటాడు (25:17బి). అతడు అన్యాయస్థుడును పిసినిగొట్టునైయున్నాడు (25:21). ఇతరులను కూడా అతడు చిన్న చూపు చూస్తాడు (25:10-12). అతడు కరుకైన అవమానపరచే భాషను ఉపయోగిస్తాడు (25:14). నాబాలు దుర్భాషలాడేవాడు. అతని మాటలు కరకుగాను, క్రూరంగాను అవమానకరంగాను ఉండేవి. 25:14లో, నాబాలు "కఠినముగా" మాటలాడెను అంటే, "ఎరపై వాలిన పక్షివలె" మాటలతో వారిని తిన్నాడని అర్థం. నాలుక అదుపులోలేనివాడిని ఎల్లప్పుడు బుద్ధిహీనునిగా లేఖనం గుర్తిస్తుంది (సామెతలు 10:14; 18:6, 7). బుద్ధిహీనుని మాటలు ఉపయోగించి, దావీదుపై సాధ్యమైనంత అవమానకరమైన మాటలు పలికి, అలా పలకడంలో నాబాలు ఆనందించాడు (25:10, 11). తన పలుకుల ప్రతిఫలాన్ని ఆలోచించకయే అతడు అలా మాట్లాడాడు.

ఇతరులు దుష్టులుగా అయ్యేటట్లు నాబాలు ప్రభావం పడింది. అతని ఉనికి, మాటలు, పద్ధతులు దావీదును తన స్వభావానికి సంపూర్ణంగా విరుద్ధమైన కార్యం జరిగించేలా పురికొల్పాయి (25:13, 22). ఏ పనియైనా చేయకముందు దావీదు దేవుని సహజంగా సంప్రదిస్తాడు, కాని ఈసారి మాత్రం నాబాలు అతన్ని ఎంతగా విసిగించాడంటే, దావీదుకు ఉన్న నిగ్రహ శక్తినంతటిని కోల్పోయేటంతగా విసిగించాడు. అయినా అలా చెప్పడాన్ని నిరూపించలేం, మరియు దావీదు తన తప్పును అంగీకరించాడు (25:32, 33).

నాబాలు కూడా కృతజ్ఞత లేనివాడే. తన నిమిత్తం దావీదు ఏమి చేశాడో దానిని అతడు గుర్తించ లేదు (25:16, 21). కృతజ్ఞతలేని ఈ స్వభావ లక్షణం సాతాను పుత్రులకు సంబంధించినది!

నాబాలు మద్యమును సేవించువాడు. అతడు సంపూర్తిగా మత్తుడయ్యేవరకు తాగే వాడు. వేడుకలతో అతడు ఆనందిస్తూ, స్వార్థాను గుణమైన కోర్కెలను తీర్చుకునే వాడు. అలాటి గుణలక్షణం బైబిలు అంతటిలో సాతాను అనుచరులకు ఉన్నట్టు కన్పిస్తుంది (సామెతలు 31:4-6; 20:1; వగైరాలు).

## నాబాలు పంట కోతకాలం

అపవాది గుణగణాలు గలిగి జీవించినవాడు నీచమైన ఫలితాలను మాత్రమే కోయవలసి వస్తుంది. తన దుష్ట మార్గాల యొక్క ప్రతిఫలంగా మూడు భయంకరమైన ఫలితాలను నాబాలు జీవితం చూచింది.

నాబాలును ఎవడు గౌరవించేవాడు కాడు! అతడు ఐశ్వర్యాన్ని అనుభవించాడు.

అలాంటి ఘనత బలం అతనికెంతో గౌరవం కలిగించి ఉండవలసింది. కాని అలా జరుగలేదు! నాబాలు చర్యలవలన ఒక యువకుడు సిగ్గుపడ్డాడు (25:17). తన సేవకుల మధ్య నాబాలుకు గౌరవం లేనట్టు ఆ సేవకుని ముగింపు మాటలు సూచిస్తున్నాయి. వారు నాబాలును "బెలియాలి పుత్రునిగా" గుర్తిస్తారు (2 కొరింథీ. 6:15తో పోల్చి చూడు). దైవభక్తిగల అబీగయీలు తన భర్త పట్ల గౌరవం కలిగియుండేది కాదు (25:25). అతని గూర్చి ఆమె అభిప్రాయం సేవకుల కంటెను హీనంగా ఉండేది. నాబాలు చూపిన ప్రభావం తన అనుచరులు పెంపొందించుకోవాలనే దేవుని ఆజ్ఞలకు వ్యతిరేకంగా ఉంది (మత్తయి 5:16; 1 పేతురు 2:11, 12).

"గొప్ప బుద్ధిహీనుడుగా" నాబాలు చరిత్రలో మిగిలి పోయాడు (25:25) ఎందుకంటే, తన చర్యలన్నిటిలో అవివేకం వెన్నంటి ఉంది. అతడు మంద బుద్ధిగలవాడు, దుష్టుడు, నిర్దేవుడు (దేవుడు లేని మనిషి). అతడు ఖైదీలను ఉంచడానికి యినుప బోను లేక పంజరం చేయించుమని ఫ్రాన్సు రాజైన లూయిస్ XIకు సలహా యిచ్చిన వెర్డు బిషప్పువంటి బుద్ధిహీనుడు. మనిషి నిటారుగా నిలబడడానికి గాని పండుకొనడానికి గాని వీలులేకుండ, ఎల్లప్పుడు ఒంగిన స్థితిలోనే ఉండేలా ఈ పంజరాన్ని చేయుమని అతడు రాజుకు సలహా యిచ్చాడు. కొంత కాలం గడిచాక ఆ బిషప్పు రాజుకు అసంతృప్తిని కలిగించాడు. అందువలన తాను రూపొందించిన ఆ యినుప పంజరంలో బంధింపబడ్డ మొదటి వ్యక్తి తానే అయ్యాడు! అతడు అందులో పద్నాలుగు సంవత్సరాలు ఉన్నాడు.

నాబాలు యొక్క జీవితం దుఃఖకరంగా అంతమయ్యింది (25:37-39). నాబాలు ఎలా చనిపోయాడో అనడానికి రెండు అభిప్రాయాలున్నాయి. ఎం జరిగిందో దానివల్ల భీతిచెంది గుండెపోటొచ్చి పది రోజుల్లో చనిపోయాడని కొందరంటారు – మరికొందరు, దావీదు పై తన స్వభావాన్ననుసరించి ఆగ్రహం చూపించినందున భార్య అబీగయీలు చేసిన పనివల్ల, అతనిలోని కోపమే గుండెపోటుకు కారణమై పదిరోజుల్లో చనిపోయా డంటారు.

నిరీక్షణలేని మరణం "సాతాను" పుత్రునికి ఎల్లవేళలా వేచియుంటుంది. దేవుని చిత్తాన్ని అనుసరించి దానికి లోబడేలా మనుష్యులకు బుద్ధి కలిగించాలి (సామె. 5:22; 11:7బి; 14:32; కీర్తన. 116:15; ప్రసంగి 7:1). "అతడు ఎలా జీవించాడో అలాగే చనిపోయాడు" అని సమాధి కార్యక్రమాల్లో సహజంగా అంటారు. ఇది నాబాలు విషయంలో ఎంత నిజమైయుందో! అట్టిది నేటి మనుష్యుల విషయంలోను నిజమైయుంది. మన జీవితాలు దుఃఖాంతం కాకుండా ఉండాలని మనం కోరుకున్నట్టయితే, దేవుడు సూచించిన విధంగా మనం జీవించవలసినవారమైయున్నాం.

## నేటి కొరకు నాబాలు పాఠాలు

నాబాలును వివాహం చేసుకొని కూడా ఒక వ్యక్తి దేవునికి నమ్మకంగా ఉండే అవకాశముంది. నాబాలు యింటిలోని పరిస్థితి ఆనంద దాయకమయ్యింది కాకాపోవచ్చు. అబీగయీలు యొక్క దైవిక లక్షణాలు, నాబాలు యొక్క సాతాను గుణగణాలు సంఘర్షణ

కలిగించి వివాహాన్ని దుఃఖవంతంగా చేసి ఉంటాయి. అతడు అభిరుచికలవాడు, భౌతిక సంబంధమైన లాభాలలోనే మనస్సు పెట్టి, దేవునిపట్ల అపహాస్యం చేసాడు, విసుగు కలిగే అలవాట్లను కలిగి ఉన్నాడు. అతని నాలుక నీచమైంది, మరియు భీతిగొలిపే ప్రభావముంది. అబీగయీలుకు యిష్టములేని ప్రతిదీ అతనియందు ఉంది! అయినా ఆమె అతనితో కాపురం చేసింది. నవ "నాబాలులతో" వివాహ బంధాన్ని సహించే నవీన "అబీగయీలు"లను మనం అభినందించాలి.

ప్రతీకారమనేది ఎన్నడును సరియైనది కానేరదు! "ప్రతీకారమనేది పాపి నోటిలో అపవాది పెట్టే అతి భోగ్యమైన ముద్ద" అని ఒక వ్యక్తి అన్నాడు. మనకు వ్యతిరేకంగా చేసిన వ్యక్తిగతమైన తప్పులకు ప్రతీకారం లేక పగతీర్చుకొనే స్థితిలో మనమెన్నడు లేం (25:38, 39; రోమా 12:19).

మనలో ప్రతి ఒక్కరం జీవించే జీవితం (రేపు) మన తరువాత వచ్చేవారు చదివే శాశ్వతమైన రికార్డుగా నిలిచియుంటుంది. నీ చరిత్ర వివరణ "నాబాలు" రికార్డులా ఉండకుండా చూచుకో.

స్వార్థపరమైన జీవితానికి దుఃఖకరమైన ముగింపు వేచి ఉంటుందని జ్ఞాపకం ఉంచుకో! కేవలం వినాశనం మాత్రమే వస్తుంది (లూకా 12:20, 21; యాకోబు 4:13-16).

## ముగింపు

చదవడానికి ఎంతటి చీకటి అధ్యాయం! ఒక దుష్టుని ప్రభావం "దేవుని హృదయానుసారుడు" అనేవాని జీవిత వివరణ దేవునికి విరోధంగా పగ తీర్చుకొనడమనే ఉద్వేగానికి అతనిని నడిపించింది. చెడుతనం అనే చిన్న బిందువు ఎక్కువ మంచిని పాడుచేయగలదు!

మన లోకనివాసపు కాలపు జీవితంలో "బుద్ధిహీనులంగా" జీవించడం అనే విషాదాంతంనుండి తొలిగిపోయేలా ఈ అధ్యాయంచేత ఒప్పింపబడుదుము గాక. సాతాను కుమారుడైన నాబాలును జ్ఞాపకముంచుకొందాం. అతని తెలివి తక్కువ పనికి పోటీపడకుందుము గాక!